క్లుప్తంగా

జడ్జికి సన్మానం



కావలి: పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎం శోభ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయిన సందర్భంగా కావలి బార్ అసోసియేషన్ సమావేశ మందిరములో బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాటా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సివిల్ జడ్జిగా శోభ మూడేళ్ల కాలంలో అనేక క్లిష్టమైన కేసులను పరిష్కరించారని తెలిపారు. మండల న్యాయ సేవాధికారిగా లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులను పరిష్కరించారని కొనియాడారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ సుధాకర్, మేజిస్ట్రేట్ విక్రమ్‌సిన్హా, సీనియర్ న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వశాంతి ప్రభంజనం



కావలి: పట్టణంలోని విశ్వశాంతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన డీ భార్గవి 586, ఎస్ వెంగళరావు 577, సీహెచ్ హస్మిత 574, సీహెచ్ రేష్మి 573, జీ నిహారిక 563 మార్కులను సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ డీవీ రమణయ్య, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వింజమూరు విద్యార్థుల విజయకేతనం


సంతోష్ నిహారిక ఏవీ హైందవి


కిరణ్

వింజమూరు (ఉదయగిరి): వింజమూరులోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పది ఫలితాల్లో సత్తా చాటారు. నారాయణ స్కూల్‌కు చెందిన టీ సంతోష్ 595, ఎం దేవిచరణ్ 593, ఎస్ సాయికిరణ్ 593, శ్రీచైతన్యకు చెందిన హర్షిత్ 564 మార్కులను సాధించారు. వికాస్ విద్యావిహార్(నేతాజీ)కు చెందిన ఎస్ నిహారిక 590, వివేకానందకు చెందిన ఏ వెంకటహైందవి 590, రవి స్కూల్‌కు చెందిన టీ కిరణ్ 590, శ్రీసర్వస్వతి స్కూల్‌కు చెందిన బీ మధుప్రియ 589 మార్కులు సాధించారు.

కలిగిరి: మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో సత్తా చాటారు. న్యూఇన్‌ఫాంట్ జీసెస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థి ఉరుసుపాటి ప్రణీత్ 592 మార్కులతో టాపర్‌గా నిలిచాడని కరస్పాండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. పవిత్ర ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థిని కే నేహవర్షిత 586 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ మాదాల శ్రీనివాసులు తెలిపారు.

పుస్తకాలు విజ్ఞాన నేస్తాలు

కావలి: పుస్తకాలు విజ్ఞాన నేస్తాలని జవహర్ భారతి కళాశాల ప్రిన్సిపల్ పీ సుబ్రహ్మణ్యంనాయుడు అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని టాంపో గ్రంథాలయంలో 'పుస్తకం-ప్రాధాన్యత' అనే అంశంపై బుధవారం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఒక వ్యక్తి తన జీవితంలో మొదటి 25 ఏళ్లు తలదించుకుని పుస్తకాలను చదివితే మిగిలిన 75 ఏళ్లు తలెత్తుకుని సగర్వంగా జీవించవచ్చని పేర్కొన్నారు. జేబీ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జీ భాగ్యలక్ష్మి, విక్రమ సింహపురి కళాశాల గ్రంథాలయాధికారి ఓపీ పాపయ్య, జేబీ కళాశాల గ్రంథాలయాధికారి కే బ్రహ్మానందం, లైబ్రేరియన్ డీ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడిపై నిరసన ప్రదర్శన



వరికుంటపాడులో శ్రద్ధాంజలి ఘటిస్తున్న బీజేపీ నాయకులు

ఉదయగిరి(వింజమూరు)/వరికుంటపాడు/ఆత్మకూరు: కాశ్మీర్‌లోయలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వరికుంటపాడు, వింజమూరులో బుధవారం రాత్రి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఉగ్రవాదుల చేతిలో బలైన పర్యాటకులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఘాతుకానికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆత్మకూరులో మున్సిపల్ బస్టాండ్ వద్ద జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

రేపట్నుంచి సమ్మర్ క్యాంప్

కావలి: పట్టణంలోని పోలీస్ పెట్రోల్ బంక్ వెనుక వైపున ఉన్న ప్రదేశంలో సమ్మర్ క్యాంప్‌లో భాగంగా ఆదివారం నుంచి ఉదయం 5 నుంచి 6.30 గంటల వరకు విద్యార్థులకు కర్ర సాము, తైక్వాండోలో శిక్షణ ఇవ్వనున్నట్లు శిక్షకులు జెరుబ్బా బుధవారం ఆత్మరక్షణ కు దోహదపడే కర్రసాము, తైక్వాండో శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదిలో మెరిసిన విద్యా కుసుమాలు


ఆత్మకూరు బాలికోన్నత పాఠశాలలో షేక్ సల్మా(583)ను అభినందిస్తున్న హెచ్‌ఎం


ఆత్మకూరు బాలిక గురుకులంలో పూజితతో పాటు తండ్రిని అభినందిస్తున్న ప్రిన్సిపల్


ఆత్మకూరు: మాముడూరు పాఠశాలలో చందనలక్ష్మిని అభినందిస్తున్న ఎంఈఓ


కే పూజిత మోక్షిత మనస్విని హిమబిందు ఎస్‌కే హన్షియా


ఎం అంజన


సాత్విక

ఆత్మకూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరిశారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ఫలితాలను సాధించి సత్తాచాటారు. ఆత్మకూరులోని ఏపీగురుకుల పాఠశాల విద్యార్థినులు 96.1 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 78 మంది హాజరవగా, 75 మంది ఉత్తీర్ణత సాధించారు. కే పూజిత 590, టీ మోక్షిత 581, జీ మనస్విని,కే హిమబిందు 563 మార్కులను సాధించి టాపర్లుగా నిలిపారు. 550 మార్కులపైన 10 మంది, 500 మార్కులపైన 37 మంది సాధించారని ప్రిన్సిపల్ కామేశ్వరి తెలిపారు.

బాలికోన్నత పాఠశాలలో 83 శాతం ఉత్తీర్ణత

ఆత్మకూరు జెడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు 83 శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 103 మంది హాజరవగా, 85 మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ సల్మా 583, సయ్యద్ హన్షియ 578, ఎం అంజన 575 మార్కులతో టాపర్లుగా నిలిచారని ప్రిన్సిపల్ కోటేశ్వరమ్మ తెలిపారు.

చేజర్లలో 84శాతం ఉత్తీర్ణత

ఆత్మకూరు(చేజర్ల): చేజర్ల మండలంలో ని పది ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పది పరీక్షలకు 361 మంది హాజరవగా, 305 మంది ఉత్తీర్ణత సాధించారు. 84 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఎంఈఓ-2 మస్తానయ్య తెలిపారు. మాముడూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో టీ చందనలక్ష్మి 592, చేజర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌కే యాసిన్ 587, తూర్పుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎం జ్యోత్స్న 584, నాగలవెలటూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో వీ సాత్విక 589 మార్కులతో టాపర్లుగా నిలిచారని వివరించారు. కాగా మాముడూరు విద్యార్థిని చందనలక్ష్మిని ఎంఈఓ మస్తానయ్య, విశ్రాంత ఎంఈఓ కళాధర్, హెచ్‌ఎం కే శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి అభినందించారు. కాగా ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని విద్యార్థిని చందనలక్ష్మి తెలిపారు. నాగలవెలటూరు విద్యార్థిని సాత్వికను సోమశిల ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కేశవ చౌదరి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉదయగిరిలో 74శాతం ఉత్తీర్ణత


ఎం అక్షిత


తస్నీమ్‌ఫిజా


డీ స్రవంతి

ఉదయగిరి: పదోతరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 74 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ షేక్ మస్తాన్‌వలీ తెలిపారు. 368 మందికి 273 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. ఉదయగిరిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం అక్షిత 571, షేక్ తస్నీమ్‌ఫిజా 570, గడ్డంవారిపల్లె జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన డీ స్రవంతి 568 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.



జ్ఞాపికను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


పీ ధనలక్ష్మి


సాయితేజ


నవశ్రీ

వింజమూరు(ఉదయగిరి): మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 620 మంది పది పరీక్షలకు హాజరుకాగా, 521 మంది ఉత్తీర్ణులయ్యారు. వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని గంగవరపు జ్ఞాపిక 593 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఇప్పటి వరకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యధికంగా 589 మార్కులను సాధించగా, ప్రస్తుతం జ్ఞాపిక 593 మార్కులు సాధించడం విశేషం. జ్ఞాపిక స్వగ్రామం దుత్తలూరు మండలం జంగాలపల్లి. తండ్రి రెడ్డయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు. తల్లి గృహిణి. వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 39 మందికిపైగా విద్యార్థులు 500 మార్కులపైన సాధించి రికార్డు సృష్టించారు. వింజమూరు బాలికోన్నత పాఠశాలలో పీ ధనలక్ష్మి 592, గుండెమడకల హైస్కూల్‌లో సాయితేజ 587, కాటేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నవ్యశ్రీ 566, ఊటుకూరు ఉన్నత పాఠశాలలో రూప 507, చాకలకొండ ఉన్నత పాఠశాలలో షాలిని 527 మార్కులు సాధించారు.

జలదంకిలో 82.47 శాతం ఉత్తీర్ణత


భార్గవి(591)

జలదంకి: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు 82.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. బ్రాహ్మణక్రాక ఉన్నత పాఠశాలకు చెందిన కే భార్గవి 591 మార్కులను సాధించి టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలకు చెందిన షేక్ అఫ్రిన్ 573 మార్కులు సాధించింది. సోమవరప్పాడు ఉన్నత పాఠశాలకు చెందిన ఎం మహిమ తరున్నిక 579, బ్రాహ్మణక్రాక శ్రీవిద్యా నికేతన్ పాఠశాలకు చెందిన జీ శ్రీవర్ధన్ 577, జలదంకి ఉన్నత పాఠశాలకు చెందిన డీ వైష్ణవి 572, చామదల ఉన్నత పాఠశాలకు చెందిన కే సాయిదివ్య 565 మార్కులు, చింతపాళెం ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సమ్రీన్ 546 మార్కులు సాధించారు. జలదంకి పాఠశాలలో 109 మందికి, 96 మంది ఉత్తీర్ణత సాధించారు. చింతలపాళెం పాఠశాలలో 36 మందికి 28 మంది, బ్రాహ్మణక్రాక పాఠశాలలో 48 మందికి, 39 మంది, చామదల పాఠశాలలో 33 మందికి 23 మంది, సోమవరప్పాడు పాఠశాలలో 57 మందికి 44 మంది ఉత్తీర్ణత సాధించారు. బ్రాహ్మణక్రాక శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో 25 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించారు.


తరుణ్‌తేజ్


పీ గురుచరణ్


ధన్యసాయిశ్రీ

వరికుంటపాడు: పదోతరగతి పరీక్షలకు మండలంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి 236 మంది హాజరుకాగా, 176 మంది ఉత్తీర్ణత సాధించారు. విరువూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి జి తరుణ్‌తేజ్(586), తిమ్మారెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి పీ గురుచక్రధర్ 582, ఎం ధన్యశ్రీ 580 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. వారికి ఎంఈఓలు పీ రమేష్, రమణయ్య అభినందనలు తెలిపారు.

అనంతసాగరం మండలంలో 83.14శాతం ఉత్తీర్ణత

సోమశిల: అనంతసాగరం మండలంలో పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 83.14 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లుగా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి చిలకలమర్రి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి కావాటి జ్ఞానేష్ 586 మండల టాపర్‌గా నిలిచారు. రేవూరు ఉన్నత పాఠశాలలో ఆర్ ప్రణీత్ 563 , కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో, వీ శిరీష 553 ,వెంగంపల్లి హైస్కూల్‌లో సానా హరిణి 559 మార్కులతో టాపర్‌గా నిలిచారు. అనంతసాగరం ఉన్నత పాఠశాలలో షేక్ హుస్నాభాను 515, కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాలలో సీహెచ్ ప్రత్యూష 523,ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలో పీ ఇమ్రాన్ 555 ,సోమశిల ఉన్నత పాఠశాలలో షేక్ బాబు 557 ,జంగాల కాలనీ ఉన్నత పాఠశాలలో కే రామ్‌చరణ్ 465 మార్కులను సాధించారు. సోమశిల ఏపీటీఆర్‌ఎస్‌లో 35 మందికి 22 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి శాంతినికేతన్ పాఠశాలలో 45 మందికిగానూ 44 మంది ఉత్తీర్ణులయ్యారు. బీ లహరి 589 మార్కులతో టాపర్‌గా నిలిచింది, అనంతసాగరం వికాస్ పాఠశాలలో 45 మందికి 45 మంది ఉత్తీర్ణులయ్యారు. శ్రీలిటిల్ ఏంజెల్స్‌లో 27 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎంఈఓ- 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందనలు తెలిపారు.

మర్రిపాడు మండలంలో 84 శాతం ఉత్తీర్ణత

మర్రిపాడు: మర్రిపాడు మండలంలో పదోతరగతి ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు జ్యోతి, ధనలక్ష్మి తెలిపారు. 377 మందికి గానూ, 316 మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలలో 24 మందికి 22 మంది, చిలకపాడు ఉన్నత పాఠశాలలో 18 మందికి 13 మంది, చుంచులూరు ఉన్నత పాఠశాలలో 29 మందికి 19 మంది, కంపసముద్రం ఉన్నత పాఠశాలలో 22 మందికి 21 మంది, కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో 17 మందికి 16 మంది, మర్రిపాడు ఉన్నతపాఠశాలలో 45 మందికి 30, నందవరం ఉన్నత పాఠశాలలో 39 మందికి 31మంది, పోలిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో 26 మందికి 24 మంది, పొంగూరు ఉన్నత పాఠశాలలో 15 మందికి 13 మంది, టీఎన్‌పేట ఉన్నత పాఠశాలలో 29 మందికి 24 మంది, కేజీబీవీలో 37 మందికి 35 మంది, నందవరం ఆదర్శ పాఠశాలలో 76 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించారు. నందవరం ఆదర్శ పాఠశాలకు చెందిన లహరి 582, మహిత 581, రమ్య 580, మనోహర్ 574, యశ్వంత్ 573 మార్కులను సాధించారు. కదిరినాయుడుపల్లి ఉన్నత పాఠశాలలో శృతి 571, చిలకపాడు ఉన్నత పాఠశాలలో అమృత 570 టాపర్లుగా నిలిచారు.

బట్టేపాడు విద్యార్థుల ప్రతిభ



ఆత్మకూరురూరల్: మండలంలోని బట్టేపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచారు. ఆవుల అజీత్ 582, దేవరపల్లి మోక్షరామ్ విక్రమసింహ 564, బొజ్జ పెంచల నరసింహ 506, ఎం లోహిత్ 501 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. వారిని హెచ్‌ఎం పెంచలయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.


సంగం హైస్కూల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు


స్వర్ణభారతి

సంగం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సంగం ఉన్నత పాఠశాలలో 104 మందికి గానూ 75 మంది ఉత్తీర్ణత సాధించారు. స్వర్ణభారతి 584, ఆర్ సోఫియా 581 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారు. గురుకులంలో 81 మందికి 72 మంది ఉత్తీర్ణత సాధించారు. కె చిన్నారి 547 అత్యధిక మార్కులు సాధించారు. తరుణవాయి జెడ్పీహెచ్‌ఎస్‌లో 25 మందికి 22 మంది ఉత్తీర్ణత సాధించారు. పీ మధుచరణ్ 568 మార్కులతో టాపర్‌గా నిలిచారు. కొరిమెర్ల ఉన్నత పాఠశాలలో 12 మందికి 10 మంది ఉత్తీర్ణత సాధించారు. డీ అమృత లహరి 504 మార్కులు సాధించింది. గాంధీజన సంఘం ఉన్నత పాఠశాలలో 39 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించారు. టీ విమల 546 మార్కులు సాధించారు. దువ్వూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో 40 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించారు. కే రోహిత్‌కుమార్ 527 మార్కులు సాధించాడు. అన్నారెడ్డిపాళెం హైస్కూల్‌లో 46 మందికి 24 మంది ఉత్తీర్ణత సాధించారు. పీ చరణ్ 572 మార్కులు సాధించాడు. మర్రిపాడు హైస్కూల్‌లో 52 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్ మన్మోహన్ 560 మార్కులు సాధించాడు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి వికాస్ పాఠశాలలో 72 మందికి 69 మంది ఉత్తీర్ణులయ్యారు. జీ వెంకటలోకేష్ 592, ఏ మనోజ్‌కుమార్, పీ భారతి 588 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ఎలైట్ పాఠశాలలో 14 మందికి 12 మంది ఉతీర్ణులయ్యారు. యూ తనీష్ 557 మార్కులను సాధించాడు.


వైష్ణవి (589)


ఎస్ సంజీవని

అనుమసముద్రంపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని ఏడు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల నుంచి 257 మంది పరీక్షలకు హాజరవగా, 223 మంది ఉత్తీర్ణులయ్యారు. శ్రీకొలను జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన వైష్ణవి 589 మార్కులను సాధించి మండల టాపర్‌గా నిలిచింది. దీంతో వైష్ణవికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అలాగే ఠాగూర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 37 మందికి పరీక్షలు రాయగా నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. ఎస్ సంజీవని 581 మార్కులతో టాపర్‌గా నిలిచిందని వివరించారు.


ప్రవీణ్


మాధురి


రక్షిత

సీతారామపురం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. అయ్యవారిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన గురుహాసిని 579, బసినేనిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన జాస్మిన్ 576, తేజస్విని 572 మార్కులను సాధించి టాపర్లుగా నిలిచారు. ఆదర్శ పాఠశాలలో 82.2 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా, మాధురి 551, రక్షిత 548, శృతి 521 మార్కులను సాధించినట్లుగా ప్రిన్సిపల్ ముజిబుర్‌రెహ్మాన్ తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో భవ్యశ్రీ 562, లక్ష్మీమేఘన 512 మార్కులు సాధించినట్లుగా ఎస్‌ఓ షాహీదా తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈఓ మస్తాన్‌వలీతోపాటు హెచ్‌ఎంలు అభినందించారు.


దేవీశ్రీ

కొండాపురం: మండలంలోని పదోతరగతి విద్యార్థులు 82 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓలు కే రవికుమార్, ఆనందరావు తెలిపారు. మండలంలోని పది జెడ్పీ ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల నుంచి 379 మంది పరీక్షలకు హాజరవగా, 307 మంది ఉత్తీర్ణత సాధించారని వివరించారు. ఆదర్శ పాఠశాల విద్యార్థిని డీ దేవీశ్రీ 577, ఎస్ మనోజ్ఞ 565, సాయిపేట ఉన్నత పాఠశాలకు చెందిన తన్నీరు మణితేజ 565, ఓ అక్షర 562, కొండాపురం పాఠశాలకు చెందిన జీ వేదలు 565 మార్కులను సాధించారు.


కీర్తన


సాత్విక


తనూశ్రీ


సన్నిత

దుత్తలూరు: మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల నుంచి 262 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరుకాగా, 239 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ వెంగయ్య తెలిపారు. దుత్తలూరు ఆదర్శ పాఠశాలకు చెందిన ఏ కీర్తన (583), సీహెచ్ సాత్విక (579), ఎన్ తనూశ్రీ (575) మార్కులను సాధించారు. విశ్వతేజ పాఠశాలకు చెందిన పీ సన్నిత (591) మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

ప్రైవేట్ విద్యార్థుల హవా


విజితను అభినందిస్తున్న శ్రీచైతన్య కరస్పాండెంట్


చక్రవర్తిని అభినందిస్తున్న డీఎస్సార్ సిబ్బంది

అల్లూరు: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తమ హవాను చాటారు. దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ పాఠశాలకు చెందిన చక్రవర్తి 591, మోపూర్ శ్రీచైతన్య పాఠశాలకు చెందిన ఏ విజిత 588, అల్లూరుకు చెందిన ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థి పి హరిత 561 మార్కులు సాధించారు. కాగా అల్లూరు మండలంలోని విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో 72శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ఎస్ రవీంద్రనాథ్ తెలిపారు. 556 మంది విద్యార్థులకు గానూ 403 మంది ఉతీర్ణత సాధించారని వివరించారు.

ఆత్మకూరు విద్యార్థుల ప్రతిభ

ఆత్మకూరు: పట్టణంలోని చైతన్య పాఠశాలకు చెందిన బీ సంజన 595, వీ అంజని 593, మేఘన, సుప్రియ 591, లిఖిత 590 మార్కులను సాధించారు. వారిని కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ప్రగతి పాఠశాల విద్యార్థులు బీ జగదీష్‌రెడ్డి 586, ఏ లక్ష్మీప్రియ 583, లక్ష్మీసాహిత్య 581 మార్కులను సాధించి ప్రతిభకనబరిచినట్లు కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ అమరావతి తెలిపారు. అలాగే చేజర్ల మండలం లుంబిని పాఠశాలకు చెందిన ఎస్‌కే ఆఫ్రీన్‌తాజ్ 596, త్రికోటేశ్వర పాఠశాల కు చెందిన పల్లవి 585, మానస పాఠశాలకు చెందిన భార్గవి 549 మార్కులను సాధించారు.

గౌతమి విద్యార్థుల సత్తా

సీతారామపురం : స్థానిక గౌతమి హైస్కూల్ విద్యార్థులు డీ ప్రవీణ్ 583, ఓం ప్రవళిక 569, షేక్ జోహా 564 మార్కులు సాధించారని హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి తెలిపారు.

ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

కావలి: కాశ్మీర్‌లోయలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఖండించారు. ఉగ్రదాడిలో కావలివాసి సోమిశెట్టి మధుసూదన్ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని దేవుడ్ని ప్రార్థించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆత్మకూరు: పట్టణంలోని దర్గా సెంటర్, మార్కెట్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా గురువారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పట్టణ ఏఈ షేక్ జమీలాబేగం బుధవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పోలేరమ్మ చీరల వేలం నేడు

అల్లూరు: అల్లూరుపేటలోని పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల బహిరంగ వేలం పాటను గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చిట్టిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి, దేవదాయశాఖ అధికారుల సమక్షంలో జరిగే వేలంలో భక్తులు పాల్గొని చీరలను పాడుకుని అమ్మవారి ఆశీస్సులను పొందాలని కోరారు.

హెచ్‌ఎంకు సత్కారం



కలిగిరి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శిరోభూషణం భీమేశ్వరరావు ఉద్యోగ విరమణ సభను బుధవారం నిర్వహించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై హెచ్‌ఎం దంపతులను సత్కరించారు. కలిగిరి, జలదంకి ఎంఈఓలు గోళ్ల సురేష్, శ్రీధర్, ఇన్‌చార్జి హెచ్‌ఎం సుగుణమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి గంగమ్మ తిరునాళ్ల

ఉదయగిరి: గండిపాళెం జలాశయం సమీపంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టను జరిపి మండలం రోజులు పూర్తయిన సందర్భంగా ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు తిరునాళ్లను వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు.

పొగాకు వేలం కేంద్రం పరిశీలన

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బుధవారం సందర్శించారు. వేలం ప్రక్రియను పరిశీలించి రైతులు, అధికారులు, కంపెనీల ప్రతినిధులతో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు గతేడాదితో పోలిస్తే పొగాకును తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, మధ్యరకం, లోగ్రేడును అసలు కొనుగోలు చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతేడాది క్వింటా పొగాకు గరిష్ట ధర రూ.33వేలు పలకగా ఈ ఏడాది రూ. 28వేలు మాత్రమే పలుకుతుందని తెలిపారు. కంపెనీల ప్రతినిధులు సిండికేట్‌గా మారి గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి పొగాకు రైతుల సమస్యలను తీసుకువెళ్లి గిట్టుబాటు ధరలు లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. వేలం నిర్వహణాధికారి నివేశ్‌కుమార్‌పాండే పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఆత్మకూరురూరల్: వేసవి దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ విషయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు చొరవచూపాలని కోరారు. వైస్‌ఎంపీపీ ఉద్దాల పెంచలరావు, ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఈఓపీఆర్డీ డేవిడ్, మండల పరిషత్ ఏఓ శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ ఖాదర్‌మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.